Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక




సంపుటి : 26 | సంచిక : 295 | హైదరాబాద్ | మంగళవారం 08 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కేసీఆర్ యాక్టివ్!

## మళ్లీ జనంలోకి గులాబీ బాస్

### త్వరలో పాదయాత్రకు ప్లాన్

సాగునీటి ప్రాజెక్టుల సందర్శన

అధికార పార్టీని ఇరుకున పెట్టే యోచన

బయటకు వస్తే రేవంత్ తట్టుకోగలరా?

వ్యూహాత్మకంగా రెండు పార్టీలు

**కేసీఆర్ బయటికి రావాలి.. ఇది సీఎం రేవంత్‌రెడ్డి మాట.. ఏ వేదిక ఎక్కినా ఆయన ఇదే మాట అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన ఫాంహౌస్‌కే పరిమిత మయ్యారని విమర్శిస్తున్నారు. తాజాగా కూడా ఆయన మాజీ సీఎం కేసీఆర్ బయటకు రావాలని డిమాండ్ చేశారు. తదాస్తు.. రేవంత్‌రెడ్డి అన్నట్లుగా గులాబీ బాస్ మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సన్నద్ధం అవుతున్నారు.**



**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

నేరుగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన కార్యచరణ రూపొందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో.. ఎన్నికలకు మరో రెండేళ్లు ఉన్న క్రమంలో గులాబీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ జనంలోకి రావాలని భావిస్తున్నారు. మరి కేసీఆర్ బయటకు వచ్చి రాజకీయాలు చేస్తే సీఎం రేవంత్‌రెడ్డి తట్టుకోగలరా ? అన్న చర్చ జోరుగా సాగుతోంది.

### కేడర్‌లో జోష్ నింపేందుకు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ క్రియాశీల రాజకీయాలకు కొంత దూరంగా ఉంటూ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు కూడా ఆయన హాజరు కావడం లేదు. అయితే రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్‌నిర్మించడంతో పాటు,

-2వ పేజీలో

# బుక్ మై షో ద్వారా ప్రధాని ఈవెంట్

### పూర్తిగా డిజిటల్ రిజిస్ట్రేషన్.. గంటలో హౌస్‌ఫుల్

**వడోదర, సెప్టెంబరు 07**



గుజరాత్‌లోని వడోదరలో మంగళవారం జరగనున్న ప్రధాని నరేంద్రమోదీ కార్యక్రమ నిర్వహణ మొదటిసారిగా 'బుక్ మై షో'ద్వారా జరగనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉద్దేశించిన ఉచిత రిజ్రిస్టేషన్‌కు భారీ స్పందన కూడా లభించింది. ప్రారంభించిన గంటలోనే టిక్కెట్లు మొత్తం బుక్ అయిపోయాయి. మంగళవారం నాటి కార్యక్రమాల్లో ప్రధాని సుమారు 35 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. దీంతోపాటే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వడోదర మున్సిపల్ కార్పొరేషన్ మొట్ట మొదటిసారి ప్రైవేట్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షో ద్వారా రిజ్రిస్టేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. అయితే ప్రారంభించిన గంటలోనే సుమారు 42,000 మంది వెయిటింగ్ లిస్ట్‌లోకి చేరడంతో బుక్ మై షో తదుపరి రిజ్రిస్టేషన్‌ను నిలిపివేసింది. ప్రధాని కార్యక్రమంలో ప్రవేశానికి కూడా పూర్తిస్థాయి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించనున్నారు. బుక్ మై షో ద్వారా రిజ్రిస్టేషన్ చేసుకున్న వారికి వారి అకౌంట్ ద్వారా డిజి టల్ ఎంటికెట్ లభిస్తుంది. ఇందులోని క్యూ ఆర్ కోడ్‌ను ఉపయోగించి కార్యక్రమం జరిగే ప్రాంగణంలోకి ప్రవేశించాల్సి ఉంటుంది. రి జ్రిస్టేషన్ మొదలుకొని సీటింగ్ ఏర్పాట్ల వర కూ అన్నీ డిజిటల్ పద్ధతిలోనే జరగనున్నాయి.

# గణేశ్ ఉత్సవాలకు పటిష్ఠ భద్రత: డీజీపీ




**రాష్ట్రంలో గణేశ్ చతుర్థి పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకొనేందుకు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.**

**హైదరాబాద్, సెప్టెంబరు 07 (ప్రజాతీర్పు)**

సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐ, ఆ పైస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. "ఈ నెల 14న గణేశ్ చతుర్థి, 25న నిమజ్జనాలు ఉంటాయి. ఈ మేరకు మేం ప్రత్యేకంగా ఒక పోర్టల్ తీసుకొచ్చాం. ఆయా ఠాణాల పరిధిలో ఏర్పాటు చేసిన మండపాలు, నిర్వాహకులు, నిమజ్జనానికి వాడుతున్న వాహనాల వంటి వివరాలన్నీ ఇందులో ఉంటాయి. ఆయా స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ప్రత్యేకంగా లాగిన్ వివరాలు

-2వ పేజీలో



# 22ఏపై చర్చకు సిద్ధం

### సభలో భాజపా సభ్యుల బైఠాయింపుపై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం

### భారాసతో కుమ్మక్కై కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించడం లేదు: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 07 (ప్రజాతీర్పు)**

అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ నిషేధిత భూముల సమస్యపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. బీఏసీ సమావేశంలో నిర్ణయించాక స్పీకర్ అనుమతితో తొలి స్వల్పకాలిక అంశంగా చర్చ జరుపుతామన్నారు. సోమవారం శాసనసభ ప్రారంభంకాగానే ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు అనిరుధ్‌రెడ్డి మాట్లాడటం ప్రారంభించారు. భాజపా సభ్యులు 22ఏపై చర్చించాలని పట్టుబట్టడంతో మంత్రి శ్రీధర్‌బాబు జోక్యం

-2వ పేజీలో

# తెలంగాణకు ఇది చీకటి రోజు

### స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు 4 కోట్ల రాష్ట్ర ప్రజలకు అవమానం

ప్రతిపక్ష నేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడిని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలి: శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి

22ఏపై చర్చకు పట్టుబట్టిన బీజేపీ.. స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ ముఖ్యమన్న అధికార పక్షం



**హైదరాబాద్, సెప్టెంబరు 07 (ప్రజాతీర్పు)**

రాష్ట్రానికే ఇది చీకటి రోజని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అవమానకర వ్యాఖ్యలు..నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీలకు అతీతంగా సభలోని ప్రతి సభ్యుడు ఈ వ్యాఖ్యలను ఖండించాలని కోరారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడి సభ్యత్వాన్ని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని సీఎం డిమాండ్ చేశారు. శాసనసభ ప్రాంగణంలో తాతా మధు చేసిన వ్యాఖ్యలు సోమవారం తీవ్ర దుమారం రేపాయి. భోజన విరామం తర్వాత శాసనసభ మధ్యాహ్నం 2 గంటలకు సమావేశమైంది. తాతా మధు వ్యాఖ్యలపై సుదీర్ఘ చర్చ జరగాలని

-2వ పేజీలో







# రణరంగం.. తీవ్ర ఉద్రిక్తత

## అసెంబ్లీ వద్ద తోపులాట..తీవ్ర ఉద్రిక్తత

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య వాగ్వాదం
- బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నల్ల టీషర్టులు ధరించి రావడంతో మెయిన్ గేట్ వద్దే అడ్డుకున్న పోలీసులు
- అక్కడే బైఠాయించి బీఆర్ఎస్ నిరసన..నినాదాలు
- తోపులాటలో కిందపడిన నేతలు.. జగదీశ్‌రెడ్డికి అస్వస్థత

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డు కోవడం తోపులాటకు దారితీసింది.

-2లో



# దాడికి రేవంత్‌రెడ్డిదే బాధ్యత

### ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇదేనా ప్రజాపాలన?

రాహుల్‌కు ఒక రూలు.. మాకు ఒక రూలా?

దళిత, మహిళా వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్‌దే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 07 (ప్రజాతీర్పు)**

తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడికి ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు డిమాండ్ చేశారు. 'ఆడ బిడ్డల చీరలు లాగి.. గొంతులు పట్టి.. జుట్టు లాగుతారా? ఇదేనా

- మిగతా 2వ పేజీలో



# కూలిన మేడిగడ్డను చూపడానికేనా కేసీఆర్ పాదయాత్ర?

### రాజకీయాల్లో భాషా ప్రమాణాలు ఆయనతోనే దిగజారాయి

ఇష్టాగోష్ఠిలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 07 (ప్రజాతీర్పు)**

'కేసీఆర్ పాదయాత్ర దేనికి? మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ ఎలా కూలిందో చూపడానికా లేదా రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసి నార్లాపూర్ పంపుహౌస్‌లో ఒక్క పంపు తిప్పినందుకా?' అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. శాసనసభ ప్రాంగణంలో సోమవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రాజెక్టుల సందర్శన నిమిత్తం భారీ జన సమీకరణకు

- మిగతా 2వ పేజీలో

# రణరంగం.. తీవ్ర ఉద్రిక్తత

- మహిళా నేతల ఆవేదన.. విలపించిన సునీతా లక్ష్మారెడ్డి
- హరీశ్, కేటీఆర్ సహా నేతల అరెస్టు.. తెలంగాణ భవన్‌కు తరలింపు
- బీఏసీ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన హరీశ్‌రావు



హైదరాబాద్, సెప్టెంబరు 07 (ప్రజాతీర్పు)

నేతలు కింద పడిపోవడం, అస్వస్థతకు గురికావడం, నిరసనలు, నినాదాలు, అదుపులోకి తీసుకోవడం వంటి ఘటనలకు దారి తీసింది. పోలీసుల తీరుపై బీఆర్‌ఎస్ మండిపడింది. సభలో అడుగు పెట్టక ముందే తమను అడ్డుకుని, తమ పార్టీ సభ్యులపై పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడిందని ఆరోపించింది. పోలీసులు తమపై అనుచితంగా ప్రవర్తించారని, మహిళా ఎమ్మెల్యేల గొంతు పిసికారని, చీరలు లాగారనే ఆరోపణలతో వివాదం మరింత ముదిరింది. ఇది శాసనసభా? కౌరవసభా? అని బీఆర్‌ఎస్ నిలదీసింది. మరోవైపు పోలీసులతో జరిగిన వాగ్వాదం సందర్భంగా శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అధికార పక్షం మండిపడింది. సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఈ మేరకు ప్రకటన చేశారు. సదరు సభ్యుడితో రాజీనామా చేయించి, ప్రతిపక్ష నేత బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యులు కూడా బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే తమపై జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని, హోంమంత్రిగానూ వ్యవహరిస్తున్న ఆయనే క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేసింది. స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశాన్ని ఆ పార్టీ బహిష్కరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తున్న క్రమంలో చోటుచేసుకున్న ఘటనలు అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్‌ఎస్ నడుమ సభ లోపలా, బయటా ఆరోపణలు, విమర్శలు, పరస్పర సవాళ్లకు తెరతీశాయి.

సోమవారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్కు వద్ద ఉన్న అమరుల స్తూపానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు నేతృత్వంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాలకు హాజరయ్యేందుకు నల్లని టీషర్టులు ధరించి, నినాదాలు చేస్తూ అసెంబ్లీ మెయిన్ గేటు వద్దకు చేరుకున్నారు. 'హామీల అమల్లో కాంగ్రెస్ వైఫల్యం.. వెయ్యి రోజుల పాలన నిష్ఫలం' అంటూ టీషర్టులపై నినాదాలు ఉండటంతో పోలీసులు అభ్యంతరం తెలిపారు. బీఆర్‌ఎస్ సభ్యులు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో మెయిన్ గేటు వద్ద బైఠాయించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అసెంబ్లీలోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో హరీశ్‌రావు వాగ్వివాదానికి దిగారు. ఆ సమయంలో జరిగిన తోపులాటలో హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి కిందపడిపోయారు. దీంతో ఆగ్రహించిన హరీశ్‌రావు తాను ధరించిన నల్ల టీ షర్టును విప్పి విసిరేశారు. ఎలాంటి నినాదాలు లేనందున తనును అసెంబ్లీలోకి వెళ్లేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి కూడా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పోలీసు వాహనంలో తెలంగాణ భవన్‌కు తరలించారు.

అసెంబ్లీ వద్ద పోలీసుల తోపులాటలో హరీశ్‌రావుతో పాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కిందపడిపోయారు. జగదీశ్‌రెడ్డి అస్వస్థతకు గురికాగా.. ఎమ్మెల్యేలు సుదీర్‌రెడ్డి, గంగుల కమలాకర్ తదితరులు సపర్యలు చేశారు. మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. కేటీఆర్‌ను పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి పోలీసుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు జుట్టు పట్టుకుని, గొంతు నొక్కారని సబిత ఆరోపించగా, తన చీర లాగారంటూ సునీత కన్నీటి పర్యంతమయ్యారు. సబిత, సునీత, కోవా లక్ష్మితో పాటు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాధవరం కృష్ణారావు తదితరులు అసెంబ్లీ గేటు వద్ద బైఠాయించగా వారినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.

## తెలంగాణకు ఇది చీకటి రోజు



(మొదటి పేజీ తరువాయి)

సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. అప్పటికే బీజేపీ సభ్యులు 22ఏ పై చర్చ చేపట్టాలని పట్టుబట్టారు. ప్లకార్డులతో బైఠాయించారు. బీఏసీలో చర్చ తర్వాత ఈ అంశాన్ని చేపడదామని, స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ అత్యంత ముఖ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ దశలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని మాట్లాడారు.

'స్పీకర్ పదవి అంత అత్యున్నతమైనది. అన్ని పార్టీల మద్దతుతో ఆ స్థానంలో కూర్చున్న వ్యక్తిని గౌరవించడం అందరి బాధ్యత. సభలో సీఎం అయినా, శాసనసభ్యుడైనా సభాపతికి ఒకే రకమైన అభిప్రాయం ఉంటుంది. అలాంటి స్పీకర్ మనసు ఓ ఎమ్మెల్సీ వ్యాఖ్యల వల్ల గాయపడింది. దీన్ని గడ్డం ప్రసాద్‌కుమార్‌కు జరిగిన అవమానంగానే చూడకూడదు. యావత్ తెలంగాణ సిగ్గుపడే ఘటన ఇది. మనుషులు ప్రయోగించలేని, సభ్య సమాజం సహించలేని భాష వాడి, అత్యంత అవమానకరంగా మాట్లాడిన తర్వాత ఇంతకన్నా చర్చనీయాంశం మరొకటి ఉండదని బీజేపీ గుర్తించాలి. చర్చలో పాల్గొనకుండా బీఆర్‌ఎస్ దుర్మార్గాలను కాపాడుతున్నారనే అనుమానం ప్రజలకు కలిగేలా వ్యవహరించవద్దు. అసెంబ్లీ సమావేశాలకు ముందు రోజు బీఆర్‌ఎస్ నాయకుడు ఫాంహౌస్‌లో సమావేశం ఏర్పాటు చేసి తన సభ్యును పురిగొల్పారు. పోలీసులపై దాడి చేసి, సభాపతిని దూషించడమంటే క్షమించరాని నేరం. ఇది అనాలోచిత చర్య కాదు.. తీవ్రమైన నేరం. సభా ప్రాంగణంలో సభాపతితో పాటు కుటుంబ సభ్యులను అవమానించారు. బీఆర్‌ఎస్ పుట్టినప్పుడు, విజయం సాధించినప్పుడు దళితులనే ఆయుధంగా వాడారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎంను చేస్తానని, దళితులకు మూడెకరాలు భూమి ఇస్తానని నమ్మించి, దళిత బంధు ఇస్తానని నమ్మించిన పార్టీ బీఆర్‌ఎస్. అధికారంలోకి వచ్చాక దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారు. నేరెళ్లలో ఇసుక లారీలను అడ్డుకున్న దళితులను లారీలతో తొక్కించి చంపారు. ఒక దళితుడిని కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడిని చేస్తే పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించి ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన చరిత్ర బీఆర్‌ఎస్‌ది. ఆ పార్టీది దళిత వ్యతిరేక ఆలోచన. ఇలాంటి సంఘటన స్వాతంత్ర్యం వచ్చినప్పట్నుంచీ ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. ఇలాంటి పోకడలను నియంత్రించకపోతే రాబోయే తరాలు ఈ సభను కూడా క్షమించవు. తల్లిని అవమానించే విధంగా మాట్లాడితే ఏ కొడుక్కయినా రక్తం మరుగుతుంది. ఇలాంటి చర్యను ముక్త కంఠంతో ఖండించాలి. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలంటే కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. విశృంఖలత్వం, అడ్డగోలుతనం, ఏం మాట్లాడినా చెల్లుతుందనే అహంకారం, ఏం చేసినా చూసుకోవడానికి ఫాం హౌస్‌లో తమ నాయకుడు ఉన్నాడనుకునే వాళ్ళకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. క్షమించి ఊరుకుంటే చట్టసభలకు విలువ ఉండదు. దీనిపై చర్చించి స్వయం నియంత్రణ విధానం తేవాలి..'అని ముఖ్యమంత్రి అన్నారు.

## ప్రతి నోటీసును అందించాల్సిందే

### సీఈవో సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 07 (ప్రజాతీర్పు)



రాష్ట్రంలో జారీచేసిన ప్రతి నోటీసును ఓటర్లకు అందించాల్సిందేనని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి(సీఈవో) సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులు(డీఈవోలు), ఎన్నికల నమోదు అధికారు (ఈఆర్వో)లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఈవో సమీక్ష నిర్వహించారు. "ఓటరు చిరునామాలో నోటీసులు అందించే విధంగా బీఎల్ఏల సహాయాన్ని బీఎల్‌వోలు తీసుకోవాలి. జిల్లాలకు అందించిన అదనపు లాగిన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని, పెండింగ్‌లో ఉన్న కేసులను సకాలంలో పరిష్కరించాలి. అనామలీస్, అన్-మ్యాపింగ్ నోటీసుల జాబితాలపై రాజకీయ పార్టీలతో చర్చించాలి. గుర్తింపు పత్రాలను అప్‌లోడ్ చేయడంలో కంప్యూటర్ ఆపరేటర్లు తప్పులు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వృద్ధులు, దివ్యాంగుల నివాసాలకు నేరుగా సూపర్‌వైజర్లు వెళ్లి గుర్తింపు పత్రాలను పరిశీలన చేయాలి. డీఈవో, ఈఆర్వో స్థాయుల్లో సహాయ కేంద్రాలు అందుబాటులో ఉండాలి" అని సుదర్శన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో నోటీసులు అందుకునే 93 లక్షల మంది ఓటర్ల వివరాలను ఇవ్వాలని సీఈవో సుదర్శన్‌రెడ్డికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ పులిపాటి రాజేశ్ కుమార్ సోమవారం విజ్ఞప్తి చేశారు. కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, ఏపీతోపాటు పలు రాష్ట్రాల్లో ఈ జాబితాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతున్నారని, తెలంగాణలోనూ అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ సందర్భంగా రెండు, మూడు రోజుల్లో జాబితాను సీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ఎన్నికల అధికారులు హామీ ఇచ్చారు.

# కేసీఆర్ యాక్టివ్!



(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు ఇకపై ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇందుకోసం పాద యాత్ర ప్లాన్ చేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులను చుట్టేలా లక్ష మందితో పాదయాత్ర చేస్తానని కేసీఆర్ ప్రకటించారు.

### సర్కారుకు దబిడి.. దిబిడే..

సీఎం రేవంత్‌రెడ్డి తరచూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనను, కేసీఆర్ విధానాలను విమర్శిస్తున్నారు. బీజేపీ నేతలు కూడా బీఆర్‌ఎస్, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై మరింత దూకుడుగా పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై ప్రభుత్వాన్ని నిలదీయడం, నియోజకవర్గాలు-జిల్లాల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం, క్రియాశీలకంగా లేని కేడర్‌ను తిరిగి రంగంలోకి తీసుకురావడం వంటి అంశాలపై కేసీఆర్ దృష్టి పెట్టనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని బీఆర్‌ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కేసీఆర్ పాదయాత్రకు శ్రీకారం చుడితే.. రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి బీఆర్‌ఎస్ చురుకైన పాత్ర పోషించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల తర్వాత కేసీఆర్ పాదయాత్ర ఉండవచ్చునని అంటున్నారు. మరోపక్క 2027 మార్చి-ఏప్రిల్‌లో కేటీఆర్ పాదయాత్రకు అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ యాత్రలు కార్యరూపం దాల్చితే తెలంగాణ రాజకీయాల్లో బీఆర్‌ఎస్ పునరాగమనానికి ఇది కీలక మలుపుగా మారే అవకాశముంది. అలాగే, అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా కొంత ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది.

### ఇరుపక్షాల మైండ్ గేమ్

ఈ వివాదాల వెనుక ఉభయపక్షాల వ్యూహాత్మక రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేసీఆర్‌ను సభకు రప్పించడం ద్వారా ఆయన వైఫల్యాలను, గత పదేళ్ల పాలనను నేరుగా ఎండగట్టవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ఒకవేళ ఆయన రాకపోతే పారిపోయారన్న ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్‌ఎస్‌ను నైతికంగా బలహీనపరచాలని అధికార పార్టీ చూస్తోంది. గజ్వేల్‌లో ఉపఎన్నిక వస్తే కేసీఆర్‌ను రాజకీయంగా మరింత దెబ్బతీయవచ్చనే ఆలోచన కూడా కాంగ్రెస్ వ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది. మరోవైపు బీఆర్‌ఎస్, కేసీఆర్ భద్రత, కాంగ్రెస్ నేతల అనుచిత వ్యాఖ్యలను ప్రజల్లో ప్రధాన చర్చనీయాంశంగా మార్చాలని యోచిస్తోంది. సభకు వెళ్లకపోవడాన్ని ప్రజా ఆత్మగౌరవ పోరాటంగా చిత్రీకరిస్తూ తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రగిల్చే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ రాజీనామా డిమాండ్ ద్వారా తమ అధినేతను వేధిస్తోందన్న భావనను కేడర్‌లోకి బలంగా తీసుకెళ్లి, సానుభూతి కూడగట్టడమే లక్ష్యంగా గులాబీ దళం పావులు కదుపుతోంది. మొత్తంగా కేసీఆర్ అసెంబ్లీ హాజరు, రాజీనామా వ్యవహారం కేవలం ఒక నియమ నిబంధనల అంశం మాత్రమే కాదు. ఇది రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పైచేయి సాధించేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య జరుగుతున్న హైవోల్టేజ్ మైండ్ గేమ్‌గా మారింది.



## దాడికి రేవంత్‌రెడ్డిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా ప్రజాపాలన?..' అని నిలదీశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలను అసెంబ్లీలో ఎండుగడతామనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేలను సభలోకి రాకుండా పోలీసులతో దాడులు చేయించారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పు చేయకుంటే ప్రజా సమస్యలను ఎజెండాలో పెట్టడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని కేటీఆర్ ప్రశ్నించారు. నిరసన తెలిపే హక్కు ప్రజాస్వామ్యంలో తమకూ ఉందని అన్నారు. 'రాహుల్‌గాంధీ నల్ల టీ షర్టు వేసుకుని, నినాదాలు చేస్తూ పార్లమెంట్‌కు వెళ్తే అడ్డుకోరు.. మేం అదే చేస్తే పోలీసులు అడ్డుకుంటారా?..' అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి గతంలో నిరసన తెలిపే హక్కు ఏడో గ్యారంటీ అని చెప్పారని, ఇప్పుడు తమ నిరసనను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. సీఎం కూడా ఎమ్మెల్యేనే అని, స్పీకర్ పక్షపాత వైఖరి వీడి అందరికీ సమాన నిబంధనలు వర్తింపజేయాలని కేటీఆర్ కోరారు. తమ ఎమ్మెల్సీ తాతా మధుకు అనని మాటలను ఆపాదిస్తూ అసలు దాడి ఘటన నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో డీకే అరుణకు మనస్తాపం కలిగినప్పుడు కేసీఆర్ ఆదేశాలతో తాము క్షమాపణ చెప్పామని, అదే తమ సంస్కారమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని, మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునే వరకు, సీఎం క్షమాపణ చెప్పే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దళితులపై రేవంత్‌రెడ్డి కపట ప్రేమ చూపుతున్నారని కేటీఆర్ విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్లపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. దళిత బంధును ఎత్తివేసి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు రూ.6 లక్షలు, అసైన్డ్ భూములకు పట్టాలు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 30 శాతం వాటా వంటి హామీలను అమలు చేయలేదని విమర్శించారు. దళిత వ్యతిరేకి, మహిళా వ్యతిరేకి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. తమ ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై హైకోర్టును ఆశ్రయించామని, ఎస్సీ, ఎస్టీ, మహిళా, మానవ హక్కుల కమిషన్లను కూడా ఆశ్రయిస్తామని చెప్పారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని కేటీఆర్ సోమవారం సాయంత్రం పరామర్శించారు. అసెంబ్లీ ప్రాంగణం వద్ద పోలీసులకు, బీఆర్‌ఎస్ నేతలకు మధ్య జరిగిన తోపులాటలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన క్షేమ సమాచారాన్ని కేటీఆర్ వైద్యులనడిగి తెలుసుకున్నారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మండలిలో విపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు ఆయన వెంట ఉన్నారు.

## కూలిన మేడిగడ్డను చూపడానికేనా కేసీఆర్ పాదయాత్ర?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ సిద్ధమవుతున్నారన్న ప్రచారాన్ని మంత్రి ఎద్దేవా చేశారు. 'లక్ష మందితో ఆయన పాదయాత్రలు దేనికో? కాళేశ్వరం బ్యారేజీల భద్రతే ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితుల్లో ప్రజలను తీసుకెళ్లి ఏం చూపిస్తారు. ఆ ప్రాజెక్టు దుస్థితిపై భారాస ముందుగా తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎప్పుడు పంపులు నడపాలో... ఎప్పుడు ఎత్తిపోయాలో మాకు తెలుసు. నీటిపారుదల సలహాదారుగా ఎవరిని తీసుకోవాలో మంత్రిగా నేను నిర్ణయిస్తా. ఆదిత్యానాథ్ దాస్‌ను ఎలా తీసుకుంటారని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదు. రాష్ట్ర రాజకీయాల్లో భాషా ప్రమాణాలు దిగజారడానికి కేసీఆరే కారణం. ఆయనకు ముందు ఈ తరహా భాషను ఎవరూ ఉపయోగించేవారు కాదు. ఒకప్పుడు వీరత్వంగా ప్రచారం చేసుకున్న మాటలే ఇప్పుడు రాజకీయ సంభాషణలను కలుషితం చేశాయి' అని పేర్కొన్నారు.

## 22ఏపై చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకొని దానిపై బీఏసీలో చర్చించేందుకు సిద్ధమని ప్రకటించారు. అయినా భాజపా శాసన సభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఇతర సభ్యులు వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్, రాకేశ్‌రెడ్డి, రామారావు పటేల్, సూర్యనారాయణగుప్తా, హరీశ్‌బాబు సీట్లలో నుంచి లేచి... ప్లకార్డులు పట్టుకొని పోడియం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. మార్షల్స్ అడ్డుకోవడంతో కిందే బైఠాయించారు. 22ఏ భూములపై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ధరణిపై ఫోరెన్సిక్ నివేదికను బయటపెట్టాలని నినాదాలు చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా భాజపా సభ్యులు ఆందోళన కొనసాగించారు. మంత్రి శ్రీధర్‌బాబు మరోసారి జోక్యం చేసుకొని మాట్లాడుతూ బీఏసీలో నిర్ణయం తీసుకున్న తర్వాత మొదటి ప్రాధాన్య అంశంగా స్వల్పకాలిక చర్చ జరిపేందుకు తాము సిద్ధమని, ముఖ్యమంత్రి ఆలోచన కూడా అదేనని తెలిపారు. మీరు అడిగినన్ని రోజులు సభ జరుపుతామన్నారు. రాజకీయాల కోసం సభను అడ్డుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వారు బయటున్నారు... మీరు కింద కూర్చున్నారు: కోమటిరెడ్డి

'అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని అడిగిన భారాస వాళ్లు బయట ఉన్నారు. మీరు కింద కూర్చున్నారు. ఇదేం పద్ధతి?' అని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పిన తర్వాత కూడా ఆందోళన విరమించుకోరా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, సీబీఐతో విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. భారాసతో కుమ్మక్కు అయినందునే విచారణకు ఆదేశించడం లేదని ఆరోపించారు. భాజపా సభ్యులు ఆందోళన విరమించకపోవడంతో పావుగంటపాటు సభను వాయిదా వేస్తున్నట్లు ఉదయం 11 గంటల సమయంలో ప్రకటించారు. అయితే మళ్లీ మధ్యాహ్నం 2 గంటల తర్వాత సభ మొదలైంది.

## గణేశ్ ఉత్సవాలకు పటిష్ఠ భద్రత: డీజీపీ



ఇస్తాం. దాని ద్వారా ఎప్పటికప్పుడు మండపాల వద్ద పరిస్థితిని సమీక్షించుకోవచ్చు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా, వాలంటీర్లను నియమించుకునేలా మండపాల నిర్వాహకులను ప్రోత్సహించాలి. మండపాలను జియోట్యాగింగ్ చేసి, 'టీజీ-కాప్' పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ఉత్సవ కమిటీలతో ఎస్పీలు, కమిషనర్లు, డీసీపీలు సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారాన్ని గమనిస్తూ ఉండాలి" అని డీజీపీ ఆదేశించారు. సమావేశంలో టెక్నికల్ సర్వీసెస్ డీజీ వి.వి.శ్రీనివాసరావు, నిఘా విభాగం ఐజీ కార్తికేయ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, టీ-స్పార్క్ ఎస్పీ రూపేశ్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేల అరెస్టుపై బీఆర్ఎస్ రాస్తారోకో

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 7 (ప్రజా తీర్పు)**

ప్రజా సమస్యలపై నిలదీసేందుకు అసెంబ్లీ సమావేశాలకు నల్ల చొక్కాలు ధరించి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకుని, అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కరీంనగర్ బస్టాండ్ ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని ధ్వజమెత్తారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందడం లేదని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లేదు, పేదలకు ఆసరా పెన్షన్లు సక్రమంగా అందడం లేదని విమర్శించారు. రైతన్నలకు రైతుబంధు, రైతు బీమా కరవయ్యాయని, జీవిత కాలం సేవ చేసి రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తారనే భయంతోనే నల్ల చొక్కాలతో వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. తక్షణమే ఎమ్మెల్యేలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు తక్షణ గుర్తింపు ప్రకటన చేయాలి...

- జవ్వాజి శంకర్ జగిత్యాల జిల్లా చైర్మన్ ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 7**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, దీర్ఘకాలిక డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా శంకర్ జవ్వాజి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కాలపరిమితితో కూడిన స్పష్టమైన ప్రకటన చేయాలని, ఇకపై కాలయాపన చేయకుండా ఉద్యమకారులకు తక్షణ గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర అత్యంత కీలకమైందని, వల్ల త్యాగాలను ప్రభుత్వం గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమకారుల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో భారతపు లింగారెడ్డి, రాగుల రాజు,నచుపల్లి రెడ్డి,కొంద్రా ప్రేమ్ కుమార్, వేణు, వేముల రాకేష్ మల్లియల సతీష్ , తదితరులు పాల్గొన్నారు.




# కురవి నాగార్జున స్కూల్‌పై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలి...

- ఆరోపణలపై అధికారులు మౌనం వీడాలి...
- పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్...

**కురవి సెప్టెంబర్ 07(ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండల కేంద్రంలో సోమవారం నాడు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కురవి గ్రామ పంచాయతీ పరిధిలోని నాగార్జున ప్రైవేట్ స్కూల్ భవన నిర్మాణాలు,అనుమతులు,విద్యాశాఖ గుర్తింపు,భవన భద్రత తదితర అంశాలపై వస్తున్న ఆరోపణలపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.పాఠశాల భవనానికి ఉన్న అనుమతులు, అదనపు నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు, విద్యాశాఖ గుర్తింపు, భద్రతా ప్రమాణాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరారు.ఆరోపణలు వచ్చినప్పటికీ విచారణలో జాప్యం చేయడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందన్నారు.గ్రామ పంచాయతీ, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించి నిజానిజాలను వెలుగులోకి తేవాలని వారు కోరారు. నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అధికారికంగా స్పష్టత ఇవ్వాలని అన్నారు.గ్రామసభలో తీసుకున్న తీర్మానాన్ని అమలు చేసి, విచారణ నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ నాయక్ డిమాండ్ చేశారు. లేనియడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరిక చేశారు.ఈ సమావేశంలో పిడిఎస్యు నాయకులు నవిన్,విక్రం,పవన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా రాజన్న సన్నిధిలో కిక్కిరిసిన జనం

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) సెప్టెంబర్ 07**



అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా భక్తజనంతో క్రిక్కిరిసిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, పురుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాదిమంది భక్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని పులకించి పోయారు. శ్రావణమాసంలో శివుడిని ఆరాధించడాన్ని అత్యంత ప్రాశస్త్యమైనదిగా భక్తులు భావిస్తారు. ఈ క్రమంలో చివరి సోమవారం సందర్భంగా దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, అన్నపూజ, శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు.

స్వామి వారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తలనీలాలు సమర్పించారు. అమ్మవారి కుంకుమ పూజలు పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు, పరిసరాలు రద్దీగా మారి జాతర వాతావరణాన్ని తలపించాయి. మరో అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ దేవాలయం సైతం భక్తులతో రద్దీగా మారింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్ నేతృత్వంలో తగిన ఏర్పాట్లు చేశారు. రద్దీ అధికంగా ఉన్న కారణంగా దర్శనం ఆలస్యం కావడం, ఆర్జితసేవల చెల్లింపులో జాప్యం జరగడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.

**ఘనంగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం.**

శ్రావణమాసం చివరి నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు సుమారు మూడున్నర గంటల పాటు ప్రధాన ఆలయంలో ఏకాంతంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం మట్టితో రూపొందించిన 365 ప్రమిదలను లింగాకారంలో అమర్చి జ్యోతులు వెలిగించి మహాలింగార్చన నిర్వహించారు. పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఉదయం వేళలో పంచో పరిషత్ ద్వారాభిషేకం గావించారు.



# మెట్పల్లి రోడ్డులో వీధిలైట్లు, తాత్కాలిక హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలి

- కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌కు 7వ వార్డు కౌన్సిలర్ గూగులవత్ శ్రీకాంత్, బీజేపీ నాయకుడు గుద్దేటి రాజేందర్ వినతి

**కోరుట్ల సెప్టెంబర్ 07 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణంలోని మెట్పల్లి రోడ్డులో డివైడర్ ఎండ్ నుంచి అర్బన్ కాలనీ చౌరస్తా మీదుగా సబ్‌స్టేషన్ వరకు వీధిలైట్లు, తాత్కాలిక హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని 7వ వార్డు కౌన్సిలర్ గూగులవత్ శ్రీకాంత్, బీజేపీ నాయకుడు గుద్దేటి రాజేందర్ కోరారు.కోరుట్ల పట్టణం గణపతి, దుర్గాదేవి విగ్రహాల తయారీకి ప్రత్యేక గుర్తింపు పొందిందని, తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా విగ్రహాల కొనుగోలు కోసం వ్యాపారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పట్టణానికి వస్తుంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్పల్లి రోడ్డులో రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున రోడ్డుకు ఇరువైపులా వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు తాత్కాలికంగా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.గతంలో ఈ ప్రాంతంలో తగిన వెలుతురు లేక వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని, ప్రమాదాలూ చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

# అంత్యక్రియలకు తోట సత్యం రూ.10 వేల ఆర్థిక సాయం

**రామడుగు, సెప్టెంబర్ 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నూనె రజిత కుమారుడు బాలరాజు అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగింది. అమెరికాలో నివసిస్తున్న ఎన్నారై తోట సత్యం విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి అండగా తన వంతు సహాయంగా అంత్యక్రియల ఖర్చుల కోసం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని నాగి శేఖర్, సముద్రాల శ్రీనివాస్ ల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న తోట సత్యం సేవాభావాన్ని గ్రామంలోని పలువురు అభినందించారు.



# మహిళల భద్రత, హక్కులు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 7.**

మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగంగా పెగడపల్లి. మండలం నంచర్ల గ్రామంలో సోమవారం శ్రీ సాయి మహిళా సంఘం సభ్యులకు మహిళ సాధికారత సిబ్బంది మహిళల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళల భద్రత హక్కులు సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన

కల్పించారు, మహిళా సాధికారత గురించి ముఖ్యంగా బేటి బచావో బేటి పడ వో ఆడపిల్లల విద్య ప్రాముఖ్యత గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అంశాలు మొబైల్ అడిక్ట్ సోషియల్ మీడియా దుష్ప్రభావాలు మహిళా రక్షణ చట్టాలపై వివరించారు, బలాలు రక్షణ కు సంబంధించిన పోక్సో చట్టం గురించి హెల్ప్ లైన్ నెంబర్స్ 100–పోలీస్ హెల్త్ లైన్ 181– సఖి కేంద్రం 1098– చైల్డ్ హెల్ప్ లైన్ 1930– సైబర్ క్రైమ్ 14567– వయో వృద్ధుల హెల్ప్ లైన్ 144416– డ్రగ్స్ అడిక్ట్ గురించి తెలిపారు మిషన్ వాస్త్యల్య స్కీమ్ గురించి,అడాప్షన్ దత్తత గురించి,ఙశీఎవర్‌అష జశీఅశ్రీవఅఎవ,ఙశీషతీఎ చట్టం గురించి వివరించారు మరియు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అందుబాటులో ఉన్న పలు ఫైనాన్సియల్ స్కీమ్స్ గురించి మరియు పని ప్రదేశం లో లైంగిక వేధింపు ల చట్టం పోష్ ఆక్ట్ చట్టం గురించి వివరించారు సంబంధించిన ఐ ఈ సి మెటీరియల్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది మహిళల అభివృధి,భద్రత స్వయం సాధికారత లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని మహిళా సాధికారత కేంద్రం బృందం స్వప్న, గౌతమి, హేమశ్రీ వివరించారు.

# ప్రజావాణికి 23 దరఖాస్తులు

**రామడుగు, సెప్టెంబర్ 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)**




రామడుగు మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై మొత్తం 23 దరఖాస్తులు అందినట్లు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయా శాఖల వారీగా రెవెన్యూ శాఖకు అత్యధికంగా 9 దరఖాస్తులు రాగా, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 5, హౌసింగ్‌కు 2, విద్య, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, మత్స్యశాఖ, మైనారిటీ, వ్యవసాయ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున అందాయి. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, తహసిల్దార్ రాజమల్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందుకు సీతారామ ప్రాజెక్టు నీరు అందించాలి

- బోడు కేంద్రంగ రెవెన్యూ మండలం ఏర్పాటు చేయాలి
- కరెంటు కోతలు, లో–వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలి
- అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు, టేకులపల్లి) సెప్టెంబర్ 07**



ఇల్లందునియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు నీటిని అందించాలని, బోడు కేంద్రాలుగా రెవెన్యూ మండలం ఏర్పాటు చేయాలని, కరెంటు కోతలు మరియు లో–వోల్టేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సోమవారం నాడు టేకులపల్లి తాసిల్దార్ కు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మేమొరాండం ఇవ్వడం జరిగింది. అందులో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడారు. ఇల్లందు నియోజకవర్గం పూర్తిగా గిరిజన ప్రాంతమైనప్పటికీ ప్రభుత్వాలు ఈ ప్రాంతం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని గుమ్మడి నరసయ్య విమర్శించారు. వెనుకబడిన ఇల్లందు ప్రాంతానికి సాగునీరు అందించకుండా, ఇప్పటికే నీటి వనరులు సమృద్ధిగా ఉన్న ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు నీటిని తరలించడం సరికాదన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని ఇల్లందు నియోజకవర్గానికి అందించకపోతే ఈ ప్రాంతానికి శాశ్వత సాగునీటి వనరులు ఏర్పాటు చేయడం మరింత కష్టమవుతుందని అన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు సాగునీటి కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న మాట్లాడుతూ, బోడు కేంద్రంగా రెవెన్యూ మండలాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. అలాగే మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల వేసిన పంటలను బోర్లు, బావుల ద్వారా కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కరెంటు కోతల వల్ల బోర్ల నుంచి నీళ్లు తోడలేని పరిస్థితి ఏర్పడ్డాయని పంటలు ఎండిపోతుంటే రైతులు ఆవేదన చెందుతున్నారని కరెంటు కోతలు లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు సమర్పించడం జరిగింది. ఇందులో పంతులు, వీరబ్రహ్మచారి,సుడిగాలి వెంకన్న, సుందర్ తదితరులు పాల్గొన్నారు

# పురాతన ఆలయాల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం..

- గోదావరి పుష్కరాలను అద్భుతంగా నిర్వహిస్తాం..
- ధర్మపురి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో పుష్కరాలకు అభివృద్ధి పనులు..
- ఉగ్ర నరసింహా స్వామి పునర్ నిర్మాణం లో పాల్గొనడం అదృష్టం..
- ఉపముఖ్యమంత్రి విక్రమార్క

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 7.**



రాష్ట్రంలోని పురాతన ఆలయాల సంరక్షణకు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఉగ్ర నరసింహా స్వామి పునర్ నిర్మాణ పనులకు సోమవారం తెల్లవారుజామున రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు లతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మంత్రులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ముందుగా ఉగ్ర నరసింహా స్వామి ఆలయంలో ఉపముఖ్యమంత్రి తో పాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడిన తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నామని అన్నారు. 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుండి భద్రాచలం వరకు ఉన్న ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పుష్కరాల పనులు నిర్వహించడానికి బడ్జెట్లో వెయ్యి కోట్లు కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధికి రూ. 200కోట్లు కేటాయించినట్లు భట్టి తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ధర్మపురి ఉగ్ర నరసింహా స్వామి పునర్ నిర్మాణ పనుల ప్రారంభానికి రావడం అదృష్టంగా ఉందని ఉపముఖ్యమంత్రి అన్నారు. అద్భుత కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు భట్టి విక్రమార్క అన్నారు. వచ్చే పుష్కరాలు నాటికి ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని భట్టి వివరించారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

ధర్మపురి లోని ఉగ్ర నరసింహా స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ. 10 కోట్ల కేటాయించగా పనుల ప్రారంభానికి ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 2.48 కోట్లతో ఏర్పాటు చేస్తున్న నూతన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. 2027 గోదావరి పుష్కరాలకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ధర్మపురి వద్ద గోదావరిలో పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ. 22. 16 కోట్లతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. ధర్మపురి, కోటి లింగాలలో రూ. 58.55 కోట్లతో తొమ్మిది రోడ్ల నిర్మాణ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.

**ధర్మపురికి రూ. 80కోట్లు మంజూరు..**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి నియోజకవర్గంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు మరో 80 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు ప్రకటించారు. గోదావరి పుష్కరాలకు ఇప్పటికే ధర్మపురి నియోజకవర్గానికి 117 కోట్లు విడుదల గాక ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ. 80కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో ధర్మపురి నియోజకవర్గానికి గోదావరి పుష్కరాల నిధులు సుమారుగా 200 కోట్లకు చేరింది.

**లక్ష్మీ నరసింహా స్వామి దయతో ముందుకు.. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దయతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి నియోజకవర్గాన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని మంత్రి తెలిపారు.



## అసెంబ్లీలోకి వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం అప్రజాస్వామికం

- కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,సెప్టెంబర్ 7 (ప్రజా తీర్పు)**

గాజులరామారం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా గాజులరామారం మహాదేవపురం చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలనపై నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని, అసెంబ్లీ సమావేశాలను మరో 30 రోజులు పొడిగించి ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు. అనంతరం గాజులరామారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కస్తూరి బాలరాజ్, పెద్దబల్ అంజన్ గౌడ్, హేమలత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీనివాస్, పర్ష శ్రీనివాస్, లావణ్య, ధనలక్ష్మి, భాగ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును అణచివేయడం కాదు.. ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.



## విద్యార్థుల అభివృద్ధికి మరో ముందడుగు

- ఎం.పీ.పీ.ఎస్‌లో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 07**

తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో వారి విద్యా సామర్థ్యాలు మెరుగుపడతాయని, పఠన అలవాట్లతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌లు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముడిమడుగుల సురేష్, ఉపసర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, మండల విద్యాధికారి దుర్గం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను దూషిస్తే సహించేది లేదు.. డీఎంకేను ఉద్దేశించి సీఎం విజయ్ వార్నింగ్

ప్రతిపక్ష డీఎంకేను ఉద్దేశించి తమిళనాడు సీఎం విజయ్ తీవ్ర హెచ్చరిక జారీచేశారు. వ్యక్తిగత దాడులు, ద్వంద్వార్థ మాటలు, మహిళలను లక్ష్యంగా చేసుకొని దూషించటం..వంటి వాటిపై తక్షణమే, రాజీలేని చట్టపరమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సీఎం విజయ్ సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. 'రాజకీయం అనే ముసుగులో మహిళలను, మన ప్రజలను వ్యక్తిగతంగా అవమానిస్తూ, దిగజారుడు భాషలో మాట్లాడేవారికి నా విన్నపం. దయచేసి అలా చేయకండి' అని అన్నారు. దివంగత సీఎం జయలలితకు ఆనాడు సభలో ఎదురైన అవమానాన్ని విజయ్ ప్రస్తావించారు. ఇలాంటివి పునరావృతం కాకూడదని నొక్కి చెబుతూ, శాసనసభలో విషపూరితమైన ప్రవర్తనను సమర్థించలేనని అన్నారు.

# ప్రశ్నించే గొంతుక లేకుండా చేసే కుట్ర

- కనీస వేతనాల సలహా మండలి నుండి సిఐటియు మినహాయింపు దుర్మార్గమైన చర్య
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి) సెప్టెంబర్ 07**



కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలలో భాగంగా కనీస వేతనాలు సలహా మండలి నుండి సిఐటియు తో పాటు మరో ఇతర రెండు కార్మిక సంఘాలను మినహాయించడమంటే ప్రశ్నించే గొంతుక లేకుండా చేయడం తప్ప మరొకటి కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజె రమేష్ అన్నారు. సోమవారం భద్రాచలం లో గ్రామ పంచాయతి, హమాలి పని ప్రాంతాలలో సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తూ సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాలలో పాల్గొన్న ఎజె రమేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లలో భాగమే కేంద్ర కనీస వేతనాల సలహా మండలి నుండి సిఐటియు ఏఐటీయూసీ ఐ ఎన్ టి సి లను మనహాయించడం తప్ప మరొకటి కాదన్నారు. వేతనాలను నిర్ణయించడానికి లేదా చర్చలు చేయడానికి ట్రైపాక్షిక కమిటీ కీలక పాత్ర పోషిస్తున్నదని,అటువంటి దానికి అవకాశం లేకుండా చేయడం తో పాటు కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేయడానికె ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని గత ఆరు సంవత్సరాలలో ఆరు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు జరిగాయని, ఈ సమ్మెల జయప్రదం లో సిఐటియు కీలక పాత్ర పోషించిందన్నరు,అటువంటి సిఐటియు ని కనీస వేతనాల సలహా మండలి నుండి మనహాయిస్తే ప్రభుత్వ నిర్ణయాలను కమిటీలో ప్రశ్నించేవాడే ఉండడన్నారు. ప్రభుత్వానికి వత్తాసు పలికే, ప్రభుత్వ విధానాలను గుడ్డిగా అనుసరించే సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించారన్నారు. ఈ నిర్ణయం కార్మిక వర్గ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టని అన్నారు.బలమైన కార్మిక ఉద్యమాలతో కార్మిక వ్యతిరేఖ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు సీనియర్ నాయకులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు,కాపుల రవి, మనోజ్ రెడ్డి, శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శంగా సెయింట్ విన్సెంట్ స్కూల్ ఉపాధ్యాయుడి బోధన

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 7**

వినూత్న ఆలోచనలు నూతన బోధన పద్ధతులతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్న సెయింట్ విన్సెంట్ స్కూల్ ఉపాధ్యాయుడు సిహెచ్ అమర్ దీప్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ ఏరియాలో సెయింట్ విన్సెంట్ స్కూల్ ఉపాధ్యాయుడు సిహెచ్ అమర్ దీప్ వినూత్న బోధనతో ఆదర్శంగా నిలుస్తున్నాడు అందుకుగాను మంచిర్యాల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రికగ్ని స్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సిహెచ్ అమర్ దీప్ ని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ విన్సెంట్ స్కూల్ ఉపాధ్యాయుడు వినూత్న ఆలోచన నూతన బోధనలు చేస్తూ జిల్లాస్థాయిలో పలువురి ప్రశంసలు అందుకుంటున్నారని అన్నారు ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు సృజనాత్మక ఆలోచనలకు విద్యార్థులకు సులభంగా బోధన వినూత్న రీతిలో అందించిన తీరు ప్రత్యేకంగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రికగ్నిస్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు మరియు ఇతరులు పాల్గొన్నారు



## జిల్లాలో" బెస్ట్ లైన్స్ క్లబ్ గా మానేరు "

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 07**

జిల్లాలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మానేరు జిల్లాలో బెస్ట్ క్లబ్ గా ఎంపికైంది.అలాగే ముత్యం శంకర్ గౌడ్ బెస్ట్ ప్రెసిడెంట్ గా, ఎంజేఎఫ్ లోమొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ (పిన్), 2025-26 బ్యానర్ తోపాటు ట్రోఫీనీ గెలుచుకుంది. ఎంజేఎఫ్ ఏరియా లీడర్ లయన్ దీపక్ భట్టాచార్య 2025 -26 గవర్నర్ సింహరాజు కోదండ రాములు చేతుల మీదుగా సోమవారం బహుమతులు అందు కున్నారు. ఈ బహుమతులు రావడానికి సహకరించిన మానేరు క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా శంకర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. సభ్యులశీదరి కృషి వల్లనే మానేరు క్లబ్ ఉన్నత స్థానంలోకి వెళ్లిందని, రానున్న కాలంలో ఇంకా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి మరింత ముందుకు తీసుకెళ్తామని శంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిజి మోర బద్రేశం చంద్రప్రకాష్ చంద్రమోహన్ గౌడ్ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి చందా రవీందర్ వేముల విష్ణుమూర్తి సుద్దాల రామచందర్ గౌడ్ సంద రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధు రాజీనామా చేయాలి..

- ప్రతిపక్ష నేతగా కెసిఆర్ ఈ అంశంపై స్పందించాలి.
- టిఆర్ఎస్ నేతల అహంకారానికి ఇది నిదర్శనం.
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.
- స్పీకర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి.
- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.

**జమ్మికుంట సెప్టెంబర్ 07 ప్రజాతీర్పు**



అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ,అమర్యాదకరంగా మాట్లాడటాన్ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా, అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరం అని అన్నారు.రాజకీయ విభేదాలు ఉండవచ్చు. విధానాలపై విమర్శలు చేయవచ్చు. కానీ ఒక రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత పదవులను అలంకరించినప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకరమైన వ్యవహారశైలి ఇంకా కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు.సదరు ఎమ్మెల్సీ పై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 07:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగం రమేష్ జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాశెట్టి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ఘనంగా శాలువతో సన్మానించారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీధర్, తిరుపతి లను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత రమేష్ మాట్లాడుతూ ఇంత ఆత్మీయంగా సన్మానించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చేదిద్దడమే నా ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కెటిఆర్ అరెస్ట్ ను నిరసిస్తూ బిఆర్ ఎస్ నాయకుల ధర్నా

**(బుగ్గ కృష్ణమూర్తి, ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 7**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా రోడ్డుపైకి చేరి ధర్నాకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అప్రజాస్వామికమంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ?ధర్నా అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి తరలివెళ్లి తమ వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ క్రమంలో నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. పరిస్థితి చేయి దాటడంతో తిమ్మాపూర్ సర్పంచ్ అందే సుభాష్‌లతో పాటు పలువురు ముఖ్య నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకుల అరెస్ట్‌తో ఎల్లారెడ్డిపేటలో పరిస్థితి ఉద్రిక్తంగా కొనసాగింది. ముందస్తు జాగ్రత్త చర్యగా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి తిమ్మాపూర్ సర్పంచ్ అంది సుభాష్,మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, ఎలుసనీ మోహన్,మహిళ అధ్యక్షురాలు అప్సర ఉన్నిసా, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ నాయకులు, పిల్లి కిషన్, పందిర్ల పరుశురాములు నమలకొండ శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి, జబ్బర్, గుండాడి వెంకటరెడ్డి, దూస శ్రీనివాస్, హసన్,, పద్మా రెడ్డి, తడకల దేవరాజు, ప్రమోద్, అనిల్ లెగల సతీష్ మధు జంగిడి సత్తయ్య సన్నీ బంటి జుబేర్ తోపాటు పాల్గొన్నారు.



## షానగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**రామడుగు, సెప్టెంబర్ 07 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని షానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం కరీంనగర్ సన్‌రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గునుకొండ శైలజ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సన్‌రైస్ హాస్పిటల్ సేవా భావంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శిబిరంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిరణ్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ హురియా, డాక్టర్ తరుణ్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గుండె సంబంధిత వ్యాధులు, మూత్రపిండాల సమస్యలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. గ్రామస్తులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్‌కుమార్, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, పంచాయతీ కార్యదర్శి పొన్నం మధుసూదన్, సన్‌రైస్ హాస్పిటల్ క్యాంపు మేనేజర్ కొత్తూరి రాజేందర్, కోఆర్డినేటర్ సతీష్, వార్డు సభ్యులు పెంటి శంకర్, పర్లపెల్లి సురేష్, పర్లపెల్లి శంకర్, ముదాం శ్రీధర్, మినుకుల తిరుపతి, సైన్ల ప్రభాకర్, సైన్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## జక్కుల చెరువులో వినాయక నిమజ్జనాలు వద్దు.. ప్రజావాణిలో వినతి

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 7 (ప్రజా తీర్పు)**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పపూర్ గ్రామంలో గల జక్కుల చెరువులో ఇతర గ్రామాల వినాయక నిమజ్జనాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ అధికారి సత్తయ్యకు, మండల తహసిల్దార్ ఆడేపు దివ్య జ్యోతికి మరియు స్థానిక ఎస్సై రమేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సరఫరా బావి జక్కుల చెరువులో ఉన్నందున చుట్టూ పక్కల గ్రామాల వినాయకులను పెద్ద మొత్తంలో నిమర్జనం చేయడం వల్ల మంచి నీరు కలుషితం అయి గ్రామంలో నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందనీ కాబట్టి ఎవరి గ్రామంలో వారు నిమర్జనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు ప్రసాద్ రావ్, మరియు ల్యాగల సతీష్ లు పాల్గొన్నారు.

## దొంగల భయంతో..

బీజేపీ పాలిత బీహార్ రాష్ట్రంలో దొంగల భయం ఏ స్థాయిలో ఉందో చెప్పే ఘటన ఇది. ఓ వ్యక్తి తన కారును క్రేన్ సాయంతో రెండో అంతస్తులోకి తరలించడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గోపాల్‌గంజ్‌కు చెందిన మనోజ్ యాదవ్ మహీంద్రా స్కార్పియో క్లాసిక్ కారును కొన్నాడు. అతను ఇజ్రాయెల్‌లో పనిచేస్తుండగా.. కొన్ని రోజులు డ్రైవర్ దగ్గరే కారును ఉంచారు. కానీ ఇటీవల డ్రైవర్ వెళ్లిపోవడంతో కారును దొంగల నుంచి కాపాడుకోడానికి అతని ఫ్యామిలీ ఓ నిర్ణయం తీసుకుంది. క్రేన్ సాయంతో ఎస్‌యూవీ కారును తమ బిల్డింగ్ రెండో అంతస్తులోకి ఎక్కించారు.



# గిరిజన ఆదివాసీ హక్కులను కాపాడాలి

- గిరిజన వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి...
- బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి...
- మానుకోట లో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి...

**కురవి/సహిద్ పార్క్ సెప్టెంబర్ 07(ప్రజా తీర్పు విలేఖరి)**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల పట్ల వివక్షత చూపుతూ,అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయకుండా ఆదివాసీ గిరిజనులను వారి భూముల నుంచి వెళ్లగొట్టే కుట్రలను వెనక్కి తీసుకోవాలని గిరిజనుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ గిరిజన సంఘం (టిజిఎస్) ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ (ఏఏఆర్ఎం) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గిరిజనులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు.అదే రకంగా దేశవ్యాప్తంగా ఆదివాసి గిరిజనులు తమ సమస్యలకు పరిష్కారం కోసం ఢిల్లీ నడిబొడ్డున సహిత్ పార్క్ డీల్లీ గేట్ వద్ద పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించి,తమ సమస్యల పరిస్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు.అదే విదంగా అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గిరిజనులకు భూమిపై హక్కులు కల్పించాలని,గిరిజనులను వారి సాగుభూముల నుంచి తొలగించే చర్యలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.గిరిజనుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు పోడు సాగుదారులకు హక్కు పత్రాలు అందించాలని కోరారు. అదే విదంగా దేశంలో గిరిజన నిరుద్యోగం రోజు రోజుకూ పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ సంస్థల్లో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు.గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, భూమి తదితర మౌలిక సమస్యలను పరిష్కరించడంతో పాటు గిరిజనుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు.ఈ మహాధర్నాలో గిరిజనుల భూ సమస్యలు, అటవీ హక్కుల చట్టం అమలు, నిరుద్యోగం, విద్య, వైద్యం తదితర సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తామని వారు అన్నారు.అదే రకంగా ఈ మహా ధర్నా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి గిరిజన ఆదివాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూక్యా వీరభద్రం నాయకులు, మాలోత్ కిషన్ ఈశ్వర్,గోపి నాయక్, శోభన్, నేనావాత్ పార్వతి,శంకర్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వారిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు...

**కురవి సెప్టెంబర్ 07 (ప్రజా తీర్పు విలేఖరి)**



సోమవారం నాడు వారి వారి పనుల నిమిత్తం కోరకు వెళ్ళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గాయపడిన రాజోలు గ్రామపంచాయితీ ఐదవ వార్డు సభ్యురాలు నల్ల అనూష (భర్త) నల్ల పుల్లయ్య లు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా మహబూబాబాద్ రూరల్ మండలం ఆమనగల్ సమీపంలో వెనక నుండి కారు వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయలపాలైన వారు మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా వారిని కురవి మండల కాంగ్రెస్ నాయకులు అక్కడికి వెళ్లి పరామర్శించి,వారు త్వరగా కోలుకోవాలని కోరారు.అలాగే సీరోలు మండలం కాంపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు దుంపటి నాగరాజు కూడా ప్రమాదవశాత్తు గాయపడగా వారిని కూడా పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కురవి మండల పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్,మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్,రాజోలు సర్పంచ్ బానోత్ మంగమ్మ- దేవేందర్,ఉప సర్పంచ్ కొక్కు శ్రీనివాస్,సోమిరెడ్డి, ఆలకుంట్ల వెంకన్న,మక్కల ఎల్లయ్య,అంబటి గోవర్ధన్,ఎస్కె కరీం,కందాల వెంకన్న,కైలాస మాదారావు,పూసల నాగన్న,పూసల సతీష్,బానోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 07**



తాండూర్ : బైక్ అదుపుతప్పి కిందపడటంతో భీమిని మండలం వడాల గ్రామానికి చెందిన ప్రమోద్ గౌడ్ (51) గాయపడ్డాడు. ఈ ఘటన తాండూర్ మండలం అచలాపూర్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న భీమిని 108 సిబ్బంది ఈఎంటీ సారయ్య, పైలట్ వినయ్ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పేషెంట్‌కు సంబంధించిన వస్తువులను అతని బంధువులకు అప్పగించినట్లు 108 సిబ్బంది తెలిపారు.



## దళితులను కించపరిస్తే సహించం

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుబాబు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎస్సి సెల్ ఆగ్రహం

**( వకులాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 07**

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరమని, దళితులను కించపరిస్తే సహించబోమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు కొరివి అరుణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. స్పీకర్ స్థాయిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళితులను చిన్నచూపు చూస్తోందని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు.తాత మధుబాబు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే చెప్పు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. వెంటనే తాత మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి, తాత మధుబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ జీడి రమేష్ మీసాల సాయిలు నాయకులు అబ్దుల్ రెహమాన్ ముల్కల కవితహస్తపురం తిరుమల తీట్ల ఈశ్వరి బత్తుల రాజ్ కుమార్ ఫహాద్ జక్కుల అఖిలేష్ బుర్ర రాహుల్ యనమల మంజుల కాంపల్లి కీర్తి కుమార్ పెద్ది గారి తిరుపతి ఎండి చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ రీఫిల్ గడువు 25 రోజులకు తగ్గింపు

గ్రామీణ ఎల్‌పీజీ వినియోగదారులకు భారీ ఊరట లభించింది. దేశవ్యాప్తంగా ఏకరూపంలో గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్‌ల కోసం ఒకే విధమైన 25 రోజుల వ్యవధిని తక్షణమే అమలు చేయాలని కేంద్రం చమురు మార్కెటింగ్ కంపెనీలను(ఓఎంసీలు) ఆదేశించినట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి సోమవారం ప్రకటించారు. దీంతో గతంలో రీఫిల్ బుకింగ్‌ల మధ్య ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చిన గ్రామీణ ప్రాంతాల ఎల్‌పీజీ వినియోగదారులు ఇకపై పట్టణ ప్రాంత వినియోగదారులతో సమానంగా 25 రోజుల తర్వాతే తమ తదుపరి సిలిండర్‌ను బుక్ చేసుకునే వెసులుబాటును పొందుతారు. దేశీయ ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడటం, పెండింగ్‌లో ఉన్న రీఫిల్ బకాయిలు తగ్గడం వంటి కారణాలను పేర్కొం టూ కేంద్ర మంత్రి ఫేస్‌బుక్ పోస్ట్‌లో ఈ మార్పును ప్రకటించారు. పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించిన సరఫరా ఒత్తిళ్ల నేపథ్యంలో ఆంక్షలు విధించిన తర్వాత ఈ సవరించిన బుకింగ్ విధానం అమల్లోకి వచ్చింది.

# ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకుల అర్జీ

- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికం
- వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్ పర్సన్ గుండాటి గోపిక -జితేందర్ రెడ్డి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 07:**




ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చాలని పేర్కొంటూ జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ప్రజావాణిలో అర్జీ సమర్పించారు. అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం ఎండపల్లి మండల కేంద్రంలోని రాష్ట్ర రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్ పర్సన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని వాపోయారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే హామీల అమలుపై నిలదీస్తారని, అసెంబ్లీకి హాజరు కాకుండా ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుకుందని ఆరోపించారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల ప్రశ్నలకు తట్టుకోలేక, సరైన సమాధానం లేకనే ఈ విధంగా అడ్డుకున్నారని, మహిళ ఎమ్మెల్యే లని చూడకుండా సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ల పై పోలీసుల దాడిని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు సింహాచలం జగన్, మారం జలంధర్ రెడ్డి, అల్లే వెంకటేష్ యాదవ్, పడిదం నారాయణ, గాజుల మల్లేశం, మెతుకు స్వామి, జల్లెల్ల కనకయ్య యాదవ్, ఉప్పు రాజయ్య, పొన్నం తిరుపతి గౌడ్, చొప్పదండి బుచ్చి లింగం, చింతల తిరుపతి, గంగాధరి రాజేశం, తనుగుల జగతి గౌడ్, మైలారపు సతీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ టీ.వీ.ఆర్. చంద్రంకు మనమిచ్చే ఘన నివాళి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్..
- ఘనంగా టి.వి.ఆర్ చంద్రం 20వ వర్ధంతి సభ..

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి) సెప్టెంబర్ 07**



దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ టీ.వీ.ఆర్. చంద్రం కు మనమిచ్చే నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. కామ్రేడ్ టీ.వి.ఆర్ చంద్రం 20వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా పార్టీ పతాకాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ఆవిష్కరించగా టీవీ ఆర్ చంద్రం చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సముక్తంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ టి వి ఆర్ చంద్రం నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పోరాడారని అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ టివిఆర్ చంద్రం బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. భద్రాచలం నియోజకవర్గం లో కమ్యూనిస్టు పార్టీ తొలి శాఖ కార్యదర్శిగా పనిచేశారని అన్నారు. మార్క్సిస్టు పార్టీ డివిజన్ ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. వ్యవసాయ కార్మికులను కూడగట్టి వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు. నేడు దేశంలో కార్పొరేట్ శక్తులు తమ దోపిడీ రూపాలు మార్చుకొని వ్యవసాయ కార్మికులను, కార్మికులను, రైతులను, సమస్త ప్రజలను దోపిడీ చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి ప్రజా ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు.

**సెప్టెంబర్ 10న కామ్రేడ్ టి. వి.ఆర్. చంద్రం గారి పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయండి.... సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి..**

భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో ఆద్యుడైన అమరజీవి కామ్రేడ్ టీ.వీ.ఆర్ చంద్రం ఉద్యమ ప్రస్థానంతో తయారైన పుస్తకాన్ని సెప్టెంబర్ 10వ తేదీన ఆవిష్కరించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర నాయకత్వం తో పాటు కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొంటారని అన్నారు. కామ్రేడ్ టీవీ ఆర్ చంద్రం మొట్టమొదట కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పాటు నుండి అంచలంచలుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బాధ్యతల వరకు పనిచేసిన ఆయన పోరాట పటిమ, అనుభవాలతో రాబోతున్న పుస్తక ఆవిష్కరణ సభకు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, నాదెళ్ల లీలావతి,కనక శ్రీ, కొలగాని రమేష్, ఎస్ డి ఫిరోజ్, సిహెచ్ మాధవరావు, ఐద్వానాయకుడు సుబ్బలక్ష్మి నాగలక్ష్మి లతోపాటు టీవీఆర్ చంద్రం కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## గుడి హుండీ దొంగతనానికి యత్నించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 7**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో ఉన్న సింగరేణి ఏరియా హాస్పిటల్, ప్రాంగణంలో ఉన్న మైసమ్మ గుడి నందు నిన్న అనగా తేదీ.06.09.2026 ఉదయం అందాజా 09:30 గంటల ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు గుడి తాళాలను పగలగొట్టి, గుడిలో ఉన్న హుండీని దొంగిలించి పారిపోవడానికి ప్రయత్నించగా, అదే హాస్పిటల్ వద్ద సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న చింతం మొగిలి అనే వ్యక్తి మరియు హాస్పిటల్ స్టాఫ్ వారు గమనించి వారిద్దరినీ పట్టుకున్నారు. అట్టి హుండీలో సుమారు రూ.2000/- వరకు నగదు ఉంటుంది.ఈ విషయాన్ని సెక్యూరిటీ గార్డ్ చింతం మొగిలి ఫిర్యాది దారునికి ఫోన్ ద్వారా తెలియజేయగా, ఫిర్యాది దారుడు అక్కడికి వచ్చి విచారించగా దొంగతనానికి యత్నించిన వారి వివరాలు తెలిసినవి. దీనిపై ఫిర్యాది దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు:**

నా–1: మడక చిరంజీవి నరసయ్య,తండ్రి: లింగయ్య,42 సం.లు, కులం: మాల, వృత్తి: కూలీ, నివాసం: మద్రిపల్లి గ్రామం, అంతర్గాం మండలం, కరీంనగర్ జిల్లా, గతంలో ఇతని పైన సుమారుగా 60 కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో కలవు. నా–2: కుంటాల భీమయ్య, తండ్రి: పోచం, 51 సం.లు, కులం: మాదిగ, వృత్తి: డ్రైవర్, నివాసం: ఆకేనపల్లి గ్రామం, తాళ్ల గురిజాల, బెల్లంపల్లి మండలం, గతంలో ఇతని పైన సుమారు 8 కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో కలవు. పై ఇద్దరు నిందితులపై జతీ అశీ : 146/2026. 303(2) తీ/ష 62 దీమా. కేసు నమోదు చేసి,అరెస్ట్ చేసి, గౌరవ కోర్టు నందు హాజరు పరచడం జరిగిందని వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ, శ్రీనివాస్ రావు తెలిపారు.



## ఆర్ట్స్ కళాశాల కామర్స్ ( యు జి) విభాగ అధిపతిగా డాక్టర్ మాదాసి కనకయ్య

**నర్సంపేట సెప్టెంబర్ 7 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ**



సెప్టెంబర్ 7, 2026 సోమవారం రోజున ఆర్ట్స్ కళాశాల, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాదాసి కనకయ్యను కామర్స్ విభాగాధిపతిగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు. వీరి పదవి కాలం సంవత్సరం పాటు కొనసాగుతారు. వీరు 19 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరు జాతీయ సెమినార్ డైరెక్టర్గా, యూజీసీ నెట్, సెట్, పీహెచ్డీ పూర్తి చేసి ,అనేక జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పత్రాలు సమర్పించి ప్రచురించి ఉన్నారు. వీరిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ రెహమాన్ , ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ డి బిక్షపతి, వర్కింగ్ చైర్మన్ డాక్టర్ ఫిరోజ్ పాషా షేక్ మరియు అధ్యాపకులు పాల్గొని అభినందనలు తెలిపారు.



## గన్‌పార్క్ ఘటనపై జమ్మికుంటలో బీఆర్ఎస్ శ్రేణుల మండిపాటు

- ప్రశ్నించే గొంతులను నొక్కడం అప్రజాస్వామికం
- పింగిలి రమేష్, మోలుగు ప్రశాంత్

**జమ్మికుంట, సెప్టెంబర్ 07 ప్రజాతీర్పు**

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గొంతు విప్పేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ జమ్మికుంట గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి నల్ల టీషర్టులు ధరించి వెళ్తున్న ఎమ్మెల్యేలను సభలోకి అనుమతించకపోవడాన్ని, వారిని విచక్షణారహితంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ ఛైర్మన్ పింగిలి రమేష్, మున్సిపల్ ఛైర్మన్ మోలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను తొక్కిపెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న శాసనసభ్యులని కూడా చూడకుండా పోలీసులు వారి పట్ల ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికి మచ్చ అని విమర్శించారు. పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జావీద్, స్థానిక కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గోశాల వేద పాఠశాల కొరకు స్థలం కేటాయించాలి బ్రాహ్మణ సేవా సమితి ప్రజావాణి లో వినతి పత్రం సమర్పించిన సభ్యులు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 7**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ప్రజావాణిలో బ్రాహ్మణులకు స్థలం కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు వి.ఎల్.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలో దాదాపు 300 కుటుంబాలకు పైగా బ్రాహ్మణులు నివసిస్తున్నారని ఏదైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం తమ విజ్ఞప్తిని పరిశీలించి స్థలాన్ని కేటాయించాలని కోరారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో గోషాల,వేద పాఠశాల,యజ్ఞశాల నిర్మాణంతో పాటు వేద గాయత్రీ మాత ఆలయం నిర్మాణం చేపట్టాలని సంకల్పించారని తెలిపారు. ఇట్టి విషయమై ఇది వరకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తమ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ ప్రత్యేక సలహాదారు కొమ్మెర లక్ష్మణ్ సభ్యులు జగన్మోహన్,మనోజ్ పాండే, చిమిరాల, శ్రీనివాస్, దత్తాత్రేయ రావు, సత్యనారాయణ, మహేష్ శర్మ, భజరంగ్ కొలరియాలు పాల్గొన్నారు.




## చిన్నారి జోస్మిత శ్రీ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) సభ్యులు

- చిన్నారిని ఆశీర్వాదించిన ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్

**నర్సంపేట సెప్టెంబర్ 7 ప్రజా తీర్పు ప్రతినిధి**

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండు నాగ వెంకట వర ప్రసాద్ (బాబ్జీ) కూతురు నీలం వసుంధర – రఘు కుమార్ ల పుత్రిక చిన్నారి జోస్మిత శ్రీ ప్రథమ పుట్టినరోజు వేడుకలు హైద్రాబాద్ లోని మియాపూర్ లో జరిగిన కార్యక్రమానికి ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొని చిన్నారి జోస్మిత శ్రీ ని నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వాదిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్లు కర్రి శివాజీ, వంగలపుడి శ్రీనివాస్, కీర్తి జమీలు, బొడ్డ శ్రీనివాస్, సిహెచ్ వెంకన్న లతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడి

**చిగురుమామిడి ,సెప్టెంబర్ 07 రవీందర్ ప్రజా తీర్పు**



చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగురాలిపై అదే గ్రామానికి చెందిన బల్లు బాలకృష్ణ, అనే వ్యక్తి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, మానసిక దివ్యాంగురాలైన యువతి పై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడి, ఆమెపై అసభ్యకరంగా ప్రవర్తించగా, బాధితురాలి అరుపులు విని కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్ళగా, నిందితుడు వారిని చూసి పారిపోయినట్లు బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్సై జగదీశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని పంచాయతీ అధికారులు

- రహదారిపైకి మురుగునీరు.. దోమల బెడదతో రాజుపేట ప్రజల అవస్థలు.
- రూ. 10 లక్షల సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు అడ్డంకులు
- పాలకమండలి తీర్మానానికి విలువ లేదా 20వ వార్డు సభ్యురాలు ఇర్పా అనసూయ.

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి) సెప్టెంబర్ 07**



భద్రాచలం పట్టణంలోని రాజుపేట కాలనీలో మురుగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల క్రితం గ్రామపంచాయతీ నిధులనుండి మంజూరైన పది లక్షల రూపాయల సైడ్ డ్రైన్ నిర్మాణానికి ఒక ఇంటి యజమాని అడ్డు చెప్పగా 75% పూర్తి చేసిన సైట్ కాలువ నిర్మాణం పనులు నిలిపివేయడంతో ఎగువ ప్రాంతం నుండి వచ్చే బురద నీరు వర్షపు వరద రోడ్డుపైకి చేరి రహదారి చెరువుని తలపిస్తుంది అని చెప్పాలి.కాలనీలో మురుగు నీటి సమస్య పరిష్కారం కోసం నిర్మించి తలపెట్టిన సైడ్ డ్రెయిన్ పనులను అడ్డుకోవడంతో మురుగు నీరు రహదారులపై ప్రవహిస్తూ, పలు ప్రాంతాల్లో నిల్వ ఉంటోంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా దాదాపు మూడు నెలల కాలం నుండి మురుగునీరు రోడ్డుపైన ప్రవహించడంతో బురదమయంగా మారి చిన్నారులు వృద్ధులు జారి పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్యలోనే మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. రహదారిపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా రోడ్డుపై మురుగునీరు నిలువ ఉండడంతో దోమలతో మలేరియా టైఫాయిడ్ జ్వరాలు విజృంభించి ప్రజలు మంచాన పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రూ.10 లక్షల పనులు ఎందుకు ఆపారు.....?**

**20వ వార్డు సభ్యురాలు ఇర్పా అనసూయ**



రాజుపేటలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామపంచాయతీ 20 వార్డు నుండి సుమారు రూ.10 లక్షల వ్యయంతో సైడ్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు, పాలకమండలి తీర్మానం జరిగినప్పటికీ పనులు ముందుకు సాగడం లేదని ఇర్పా అనసూయ ఆరోపించారు. ఒక అధికార పార్టీ నాయకురాలి వ్యక్తిగత ప్రయోజనాలకు అనుగుణంగా పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజా అవసరాల కోసం మంజూరైన నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం అడ్డుకోవడం సరికాదని ఆమె అన్నారు. పాలకమండలి తీర్మానాలకు విలువ లేకుండా పోతే ప్రజా ప్రతినిధులు, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు. రాజుపేటలో మురుగునీటి సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, నిలిచిపోయిన నీటిని తొలగించడంతో పాటు ప్రతిపాదిత సైడ్ డ్రెయిన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇప్పటికే 10 మార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్ పుణ్యం కృష్ణను కలిసి విన్నపించామని అన్నారు. అయినను సైడెన్ నిర్మాణ పనులను ముందుకు సాగిన ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రజా ప్రతినిధిని కాబట్టే నా వార్డులో అభివృద్ధి పనులకు అధికారులు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఇర్పా అనసూయ ఆవేదన వ్యక్తం చేశారు.



## ప్రారంభోత్సవానికి నోచుకోని జిన్నారం 24 పడకల ఆసుపత్రి..

**పటాన్ చేరు, సెప్టెంబరు 7 ప్రజాతీర్పు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో కోటి 56 లక్షల నిధులతో నిర్మించిన 24 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూడు సంవత్సరాలు గడుస్తున్న ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం దురదృష్టకరమని బిజెపి నాయకులు మండిపడ్డారు. బిజెపి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బిజెపి నాయకులు ప్రాథమిక నూతన ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి యాభై ఆరు లక్షల కేంద్రంతో 24 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గత ప్రభుత్వం నిర్మిస్తే మౌలికవసుల కోసం మరో 20 లక్షలు నిధులు కేటాయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలసిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ నాయకులు జిల్లాలో ఆరోగ్యం మంత్రి ఉన్నప్పటికీ కేవలం 20 లక్షల నిధులు కేటాయించక మూడు సంవత్సరాలుగా నూతన భవనం నిరుపయోగంగా మారిందని పాత భవనం శిథిలావస్థకు చేరిన ఇక్కడి కాంగ్రెస్ నాయకుల స్పందించకపోవడం పేదల పట్ల వారికి ఎంత ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని విమర్శించారు. నెల రోజుల్లో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు కేటాయించి ప్రారంభోత్సవం చేయాలని లేని పక్షంలో భారీ ఎత్తున బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకటేష్, సప్న రాజేందర్రెడ్డి, జి శ్రీనివాస్ యాదవ్ రమ్మన్ సింగ్ వీరేష్ బిక్షపతి, శివరాజు, ప్రవీణ్, ఎల్లేష్ యాదవ్, శివ శంకర్ రెడ్డి ఇంకా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాతా మధు అగ్రకుల అహంకారపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 07**



దళిత స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అగ్రకుల అహంకారపు, అవమానకర వ్యాఖ్యలను ఇల్లందు మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం అనేది తాతా మధులోని అగ్రకుల అహంకారానికి, దళిత వ్యతిరేక మనస్తత్వానికిలి నిదర్శనం. ఇది ప్రజాస్వామ్య విలువలను అవమానించడమే" అని మండిపడ్డారు. "ఒక దళిత నాయకుడిని అవమానించడం అంటే ఒక వ్యక్తిని మాత్రమే కాదు... యావత్ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని అవమానించడమే. అగ్రకుల అహంకారంతోదళితుల పట్ల చులకన భావనను బయటపెట్టే ఇలాంటి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎంతమాత్రం సహించదు" అని స్పష్టం చేశారు.

"రాజకీయాల్లో విధానాలను విమర్శించవచ్చు కానీ, వ్యక్తిగతంగా, కులం పేరుతో అవమానించడం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధం. తాతా మధు తన అగ్రకుల అహంకారపు వ్యాఖ్యలనులి వెంటనే వెనక్కి తీసుకుని దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో దళిత సమాజం తగిన బుద్ధి చెబుతుంది" అని డిమాండ్ చేశారు. ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలపై ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, దళితుల గౌరవం, హక్కుల కోసం తాము ఎల్లప్పుడూ పోరాడుతామని ఆమె తెలిపారు.



## రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఉద్యోగొన్నతి. శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ.

- ప్రమోషన్‌తో బాధ్యత మరింత పెరుగుతుంది –
  – జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్.


**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 7**

జిల్లా ఆర్మడ్ రిజర్వ్ నందు అర్ఎస్ఐ లుగా విధులు నిర్వర్తిస్తున్న టి. రాజశేఖర్, కె. అశోక్ లు రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ఉద్యోగోన్నతి పొందినారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అధికారులు ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ప్రమోషన్ పొందిన ఇరువురిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి స్టార్స్ ధరింపజేసి ప్రమోషన్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రమోషన్‌తో హోదా పెరగడంతో పాటు బాధ్యత కూడా మరింత పెరుగుతుందని, పోలీస్ శాఖకు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.. రాజశేఖర్,. అశోక్‌లు జిల్లాలో ఆర్ఎస్ఐలుగా విలువైన సేవలు అందించారని, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## చిన్నారుల చదువుకు దూరం అడ్డంకి.. చింతోని చెలక తండాకు పాఠశాల కావాలి!

- ఐటీడీఏ పీఓకు గ్రామస్తుల వినతి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 07**



టేకులపల్లి: మండలంలోని చింతోని చెలక చేతిలోనే పెద్ద తండాలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి, పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు ఐటీడీఏ పీఓను కోరారు. పెద్ద తండాలో పాఠశాల లేకపోవడంతో చిన్నారులు ప్రతిరోజూ ఒకటి నుంచి రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణించి పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. చిన్న వయస్సులో పిల్లలు దూరం వెళ్లడం వల్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పెద్ద తండాలోని సుమారు 65 కుటుంబాల పిల్లలకు స్థానికంగా పాఠశాల ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రెండు తండాల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాల మంజూరు చేసి, భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# వినాయకుల నిమజ్జనానికి చెరువులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట సెప్టెంబర్ 7 ప్రజా తీర్పు ప్రతినిధి**



నర్సంపేట మున్సిపల్ పరిధిలోని దామర చెరువు, మాదన్నపేట చెరువులను, నేడు సోమవారం నాడు నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, నర్సంపేట టౌన్ సీఐ ముస్క శ్రీనివాస్ తో కలిసి పరిశీలించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ రాష్ట్రం తోపాటు నర్సంపేట నియోజకవర్గంలో సకలానికి వర్షాలు కురవక నియోజకవర్గంలో అధికంగా వర్షపాతం నమోదు కాకపోవడంతో నర్సంపేట మున్సిపల్ పరిధిలో వినాయకుల నిమజ్జనం కొరకు ఉపయోగించే దామర చెరువు నీటి మట్టం పూర్తిగా అడుగంటడం జరిగిందన్నారు, నవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులను నిమజ్జనం చేసుకునే కొరకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, వినాయకుడి నిమజ్జనాలు సజహావుగా నిర్వహించుకునే కొరకు మాదన్నపేట చెరువులోని కొంత భాగాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు, గ్రామస్తులు మరియు అధికారుల సహకారంతో నిమర్జనానికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా మాదన్నపేట చెరువులో వినాయకుల నిమర్జనాలను చేసుకునే విధంగా చర్యలు చేపడతామన్నారు, అదే విధంగా పర్యవరణానికి, కాలుష్యానికి హాని కలగకుండా మున్సిపల్ పరిధిలో సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని వినాయక నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులను కోరారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ చంద్రమౌళి, స్థానిక కౌన్సిలర్ కొత్తకొండ మేఘన–శ్యాంరాజ్, కౌన్సిలర్లు ముత్తినేని వెంకన్న, బీరం భరత్ రెడ్డి, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, ఎలకంటి విజయ్ కుమార్, సలావుద్దీన్ ఆయూబ్ ఖాన్, పొన్నాల మనీషా–ప్రకాష్, శ్రీరామోజు రోజారాణి, ఇస్లావత్ రామాగోపి నాయక్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, 9వ వార్డు అధ్యక్షులు మేరుగు కిరణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, భూక్య గణేష్, ఉప్పుల షాలోమ్, చీకటి శివమణి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



## మాజీ జెడ్పీటీసి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నా".

- "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులు... కాంగ్రెస్ భయపాలనకు నిదర్శనం!"
- "వైఫల్యాలు బయటపడతాయనే భయం... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ దాడి!"
- "హామీలు మర్చిపోయి... గొంతు నొక్కుతున్న కాంగ్రెస్!"
- "420 హామీలు గాలిలో... ప్రశ్నిస్తే అరెస్టులేనా?"
- "ప్రజా గొంతు అణచివేతపై బోడుప్పల్‌లో బీఆర్ఎస్ ఆగ్రహం"

**మేడిపల్లి, సెప్టెంబర్ 7 ( ప్రజాతీర్పు ):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమవుతుండగా, వారి గొంతు నొక్కే ప్రయత్నంగా అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేపడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా బోడుప్పల్‌లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మాజీ జెడ్పీటిసి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని, కానీ వాటి అమలును పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమవుతుండగా, భయంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిని అక్రమంగా అరెస్టు చేసి వేధింపులకు గురి చేస్తోందని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఉన్న అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, అరెస్టులను నిలిపివేయాలని, అలాగే అసెంబ్లీ సమావేశాలను కనీసం 30 రోజుల పాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్, కాటపల్లి రాంచంద్రారెడ్డి, బందారపు శ్రీధర్‌గౌడ్, తాల్క శత్రజ్ఞ, బొడగల్ల సదానంద్, కృష్ణగౌడ్, యువజన నాయకులు ఉప్పరి విజయ్, మైసగల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధ నగర్లో ఘనంగా రామిని జువెలర్స్ ప్రారంభోత్సవం

- అత్యాధునిక డిజైన్లలో మగువలు మెచ్చే బంగారు, వెండి ఆభరణాల నిలయం.
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ నేతలు.

**మేడిపల్లి, సెప్టెంబర్ 7. ( ప్రజాతీర్పు )**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బుద్ధ నగర్లో రామిని జువెలర్స్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నేతలు పాల్గొని షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపార ప్రముఖులు, స్థానికులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామిని జువెలర్స్ నిర్వాహకులు మణికంఠ,రేఖ, శ్రీనివాస్, సోము స్వర్ణ రేఖ మాట్లాడుతూ మహిళల అభిరుచులకు అనుగుణంగా ఆకర్షణీయమైన డిజైన్లలో నాణ్యమైన బంగారు, వెండి ఆభరణాలను అందుబాటులో ఉంచడంతో పాటు, నమ్మకమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, వ్యాపార ప్రముఖులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులపై దాడి చేస్తే వెంటనే అరెస్టు

మహారాష్ట్రలో వైద్యులు, దవాఖాన సిబ్బందిపై రాజకీయ నాయకుల దాడి ఘటనలపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం ప్రకటించింది. ఇటువంటి కేసులను తేలికగా పరిగణించలేమని, ఇందులో ప్రమేయం ఉన్నవారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని, వారిని స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో ఆదివారం ఒక దవాఖానలో శివసేన కార్యకర్తలు ఒక రిసెప్షనిస్ట్‌ను చెంపదెబ్బ కొట్టి, ఒక మహిళా ఉద్యోగిని బెదిరించినట్టు ఆరోపణలు వచ్చిన ఘటన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. థాణెలోని డోంబివ్‌లిలో ఉన్న కేడీఎంసీ శాస్త్రీనగర్ దవాఖానలో వైద్యులు, సిబ్బందిపై దాడి చేశారన్న ఆరోపణలతో జూలై 6న అరెస్టయిన శివసేన కార్పొరేటర్ రమేశ్ సుక్రియ మాత్రే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అటువంటి రాజకీయ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని, స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, బాంబే హైకోర్టు తనకు బెయిల్ మంజూరు చేస్తూ విధించిన కఠినమైన షరతులను సవాలు చేస్తూ మాత్రే సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# వంతెన కోసం గళమెత్తితే.. పోలీసుల అడ్డంకులు-ఏనుగు సుదర్శన్ రెడ్డి

- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎందుకింత భయం?" అంటూ పోలీసులపై బీజేపీ నేతల ఆగ్రహం.
- ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ జీ. వనజకు వినతిపత్రం
- ఘట్కేసర్ వంతెన నిర్మాణం వేగవంతం చేయాలని డిమాండ్

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) సెప్టెంబర్,7:**



ఘట్కేసర్ వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆర్అండ్‌బీ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేయడానికి ముందే చిక్కడపల్లి పోలీసులు తమను అడ్డుకునేందుకు ప్రయత్నించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. అంతేకాకుండా తమను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారని పేర్కొంటూ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాని ఘట్కేసర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఘట్కేసర్ వంతెన నిర్మాణం ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఆర్అండ్‌బీ అధికారులను కలిసేందుకు వెళ్లినట్లు తెలిపారు. అయితే కార్యక్రమానికి వెళ్లే ముందు చిక్కడపల్లి పోలీసులు తమను అడ్డుకునే ప్రయత్నం చేశారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రజా సమస్యపై అధికారులను కలిసి వినతిపత్రం అందజేయడానికి వెళ్తున్న తమను అరెస్టు చేసేందుకు ప్రయత్నించడం ఏంటని వారు ప్రశ్నించారు. "అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎందుకింత భయం? ప్రజల సమస్యలపై ప్రశ్నించడం మా బాధ్యత. ప్రజల తరపున అధికారులను కలిసి వినతిపత్రం ఇవ్వడాన్ని కూడా అడ్డుకోవడం సమంజసం కాదు" అంటూ బీజేపీ నాయకులు పోలీసులను నిలదీశారు. పోలీసుల అడ్డంకులు, ఒత్తిళ్లకు తాము భయపడబోమని నాయకులు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేయడం తమ హక్కు అని, ఘట్కేసర్ వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజల తరపున తమ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు ఆర్అండ్‌బీ శాఖ చీఫ్ ఇంజనీర్ జీ. వనజను మర్యాదపూర్వకంగా కలిసి ఘట్కేసర్ వంతెన నిర్మాణానికి సంబంధించిన సమస్యలను వివరించారు. వంతెన నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు, వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ నాయకులు చీఫ్ ఇంజనీర్‌ను కోరారు. ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఘట్కేసర్ ప్రజల సమస్య పరిష్కారమయ్యే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మంగు రాధిక, మాధవి,బీజేవైఎం అధ్యక్షులు అనిల్ గౌడ్, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, సురేందర్, బండ్లగూడ కిషోర్, కిరణ్ జవహర్ నగర్ అధ్యక్షులు కమలాకర్, బండారు పవన్ రెడ్డి, శివ నాయక్, అజయ్ యాదవ్, బాలు యాదవ్, గుండె నరేష్, వీరారెడ్డి, రామ్ నాయక్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏళ్లుగా ఇదే వెతలు.. పట్టించుకునేవారేరీ..?

- విన్నపాలకే పరిమితమైన అభివృద్ధి
- అభివృద్ధి జాడలేని 9వ వార్డు
- పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం..!

**హుస్నాబాద్ సెప్టెంబర్ 07 రవీందర్, ప్రజా తీర్పు ,**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామం 9వ వార్డు ఎస్సీ కాలనీ అభివృద్ధికి నోచుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 ఏళ్లు గడిచినా తమ వాడలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సుమారు 20 ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగలేదని వాపోతున్నారు. ఎస్సీ కాలనీ లో నెలకొన్న సమస్యలను పలుమార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డు సభ్యుల దృష్టికి తీసుకెళ్లామని స్థానికులు తెలిపారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. వాడలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధిదీపాలు వంటి కనీస సౌకర్యాలు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు.

### వర్షాకాలంలో మరింత ఇక్కట్లు

గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ తమ వాడ విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో రహదారులు, వీధుల్లో పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని తెలిపారు. మురుగునీరు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

### తక్షణమే పనులు చేపట్టాలి

ఎన్నిసార్లు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం బాధాకరమని స్థానికులు అన్నారు. ఇకనైనా అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని కోరారు. అత్యవసరంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించి వాడ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన

కాలనీలో సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తమ వాడకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల రాజు, ఎనగందుల చంద్రయ్య, ఎలగందుల రేణుక, ఎనగందుల ఎల్లవ్వ,ఎలగందుల రాణి,ఎలగందుల గీత,ఎలగందుల సుమలత,ఎలగందుల శాంత, ఎలగందుల పుష్ప, మంతెన కవిత ఎలగందుల పూలమ్మ, మంతెన బాబు, తదితరులు పాల్గొన్నారు



## డిగ్రీ కళాశాలలో పోలీస్ రిక్రూట్మెంట్ పై అవగాహన సదస్సు


**హుస్నాబాద్ సెప్టెంబర్ 07 రవీందర్ ప్రజా తీర్పు**

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పోలీసు ఉద్యోగాల రిక్రూట్మెంట్ పై అవగాహన సదస్సును కె.ఎన్.ఆర్ ఇన్స్టిట్యూట్, కరీంనగర్ వారి సౌజన్యంతో వాణిజ్య శాస్త్ర విభాగము మరియు జాతీయ సేవా పథకం యూనిట్ వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ... సరైన ప్రణాళిక, సమయపాలన, కార్యాచరణతోనే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చు అని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో పెద్ద సంఖ్యలో కానిస్టేబుల్ మరియు ఎస్సై ఉద్యోగాల నియామకపు ప్రవేశ ప్రకటన విడుదల చేసిందని, దానికిగాను కళాశాలలో పోటీ పరీక్షలకై అర్హులైన విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కెఎన్ఆర్ ఇన్స్టిట్యూట్ రిసోర్స్ పర్సన్ రాజు మాట్లాడుతూ... ఎస్సై మరియు కానిస్టేబుల్ ఉద్యోగాలకు కావలసిన అర్హతల గురించి, పరీక్షా విధానం, సిలబస్, జోనులవారీగా ఉద్యోగాల సంఖ్య, ప్రణాళిక రూపకల్పన, ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. ఆశావాహులైన కళాశాల విద్యార్థులకు నామమాత్రపు రుసుముతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ...కళాశాలలో పోటీ పరీక్షల కై ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి పోటీ పరీక్షల శిక్షణకై విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. నైనా దేవి, డాక్టర్ చంద్రమౌళి ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆరోమైల్ అడవిలో ఇల్లందు వ్యక్తి ఆత్మహత్య

- అప్పులబాధతోఎస్డీఆర్ఎఫ్‌సిబ్బంది ఉరి వేసుకుని మృతి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 07**



టేకులపల్లి: అప్పుల బాధతో తీవ్ర మనస్తాపానికి గురైన ఇల్లందు సుభాష్ నగర్ కు చెందిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది వూకె సురేష్ (35) టేకులపల్లి మండలంలోని ఆరోమైల్ అడవిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విషాద ఘటన సోమవారం చోటుచేసుకుంది. సురేష్ పాపయ్య కుమారుడు.టీజీఎస్పీ/ఆర్ఐ జీ కంపెనీ, 6వ బెటాలియన్ కొత్తగూడెంలో విధులు నిర్వహిస్తున్న సురేష్ ప్రస్తుతం చాతకొండలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిగా విధులు నిర్వర్తిస్తున్నారు. అప్పుల భారం కారణంగా కొంతకాలంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన ఆరోమైల్ అడవికి వెళ్లి ఉరి వేసుకుని మృతి చెందినట్లు సమాచారం.మృతుడికి భార్య వూకె నాగమణితో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సురేష్ మృతితో భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. దీంతో ఇల్లందు సుభాష్‌నగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై దర్యాప్తు చేపట్టారు. సురేష్ ఆత్మహత్యకు దారితీసిన పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట )సెప్టెంబర్ 7**

పెద్దలింగాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గుర్రం సందీప్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య సన్మానం చేసి మాట్లాడుతూ సందీప్ రెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మా గ్రామానికి చాలా గర్వకారణం అని అన్నారు ఈ అవార్డు రావడం వల్ల బాధ్యత మరింత పెరిగిందని అన్నారు ఉపాధ్యాయుల కృషి వల్ల ఇదే పాఠశాల నుండి గురుకుల ప్రవేశాల్లో 9మంది పిల్లలు సెలెక్ట్ కావడం జరిగిందని అందుకోసం కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరికీ మా గ్రామ ప్రజల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు అలాగే ప్రాథమిక విద్య నుండే పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు ఎంతో శ్రమించవలసి ఉంటుందని అందులో సందీప్ రెడ్డి ముందు వరసలో ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపూర్ కాంప్లెక్స్ ఎచ్ఎం తిరుపతి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్ వార్డు సభ్యులు విజయ మరియా రాణి అనిల్ రజనీకాంత్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై కోహెడ పోలీస్ ల పంజా

### 5 వాహనాలు సీజ్, 5 గురి అరెస్ట్

**హుస్నాబాద్ సెప్టెంబర్ 07 రవీందర్ ప్రజా తీర్పు**

కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్ళపల్లి మరియు వింజపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ లను కోహెడ పోలీస్ లు చాకచక్యంగా పట్టుకున్నారు. తంగళ్ళపల్లి, వింజపల్లి గ్రామ పరిధిలో గల మోయ తుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్ లు, 2 బోలెరో వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు తరలిస్తున్న ఇసుకకు సంబంధించిన ఎటువంటి అధికారిక అనుమతులు వారి వద్ద లేవని పోలీసులు గుర్తించారు. ఇసుక ట్రాక్టర్లు మరియు బోలెరో వాహనాలను పోలీసులు స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా అరెస్ట్ అయిన వారిలో తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన బిగుళ్ల నరేష్, బుర్ర శ్రీకాంత్, కొత్తూరు నరేష్, వింజపల్లి గ్రామానికి చెందిన గీకురు రమేష్, గీకురు అజయ్ అనే నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు జైలు శిక్ష కూడా తప్పదని ఈ సందర్భంగా ఎస్ ఐ పి. అభిలాష్ హెచ్చరించారు.



## ఇందిరమ్మ ఇల్లుతో నిరుపేదల సొంతింటి కల సాకారం...

- సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి
- ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబల్లో ఆనందం...
- నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం...

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 7**

అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సూర్యాపేట నియోజకవర్గంలో మొదటి విడుతలో ప్రియతమ నేత దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి 3500 ఇండ్లు మంజూరు చేయించగా 70శాతం పూర్తి అయ్యాయని, రెండో విడతలో మరో 2000 ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సులు అమలు చేయడంతో పాటు సన్న వడ్లు పండించిన రైతులకు కింటాకు 500 రూపాయలు బోనస్ అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల భాగంగా మహిళలకు బస్సులను కొనుగోలు చేయించి వారిని యజమానులుగా చేయడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్, రామసాని శ్రీనివాస్, రూపాని రమేష్, మామిడి ఉపేందర్, మామిడి సురేష్, మామిడి రేనయ్య, మామిడి సాయి, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ఓవుట సైదమ్మ, మామిడి నగేష్, శ్రీకాంత్, విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్ రాపర్తి నాగరాజు షేక్ రహీం అనంతుల నవీన్ రావుల రమేష్ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ - సుందరగిరి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

- రూ.6.60 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 07 రవీందర్ ప్రజా తీర్పు**



నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు హుజురాబాద్ కి వెళ్ళే మార్గంలో ఎదురవుతున్న ఇబ్బందులు హైలెవల్ బ్రిడ్జి మంజూరు తో తీరనున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యాల మెరుగుదలకు మరో కీలక ముందడుగు పడిందని ఆకాంక్షించారు. హుజురాబాద్ - సుందరగిరి రహదారిపై కిలోమీటర్ 10/0-2 వద్ద 6 వెర్టికల్ (6వి ) హైలెవల్ బ్రిడ్జి (10 మీటర్ల వెడల్పు) నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6.60 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి వెల్లడించారు.ఎండీఆర్ ప్లాన్ 2026-27 కింద ఈ నిధులను కేటాయిస్తూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్ టి నెంబర్ 474 ద్వారా పరిపాలనా అనుమతి లభించింది.ఈ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల ప్రయాణానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైలెవల్ బ్రిడ్జి మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి పట్ల తమ చిరకాల స్వప్నం చాలా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న హై లెవెల్ బ్రిడ్జి మంజూరు పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకుల అరెస్ట్

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)సెప్టెంబర్ 7**



రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మంత్రి అరుణ్ బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు పోలీస్ స్టేషన్ కు తరలించారు .ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశాంతంగా నిరసన తెలియజేస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు పోలీసులను ఉపయోగించడం సరికాదన్నారు.రైతులు, నిరుద్యోగులు, పేదలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అక్రమ అరెస్టులకు పాల్పడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ప్రజల పక్షాన తమ ఉద్యమాన్ని ఆపేది లేదని తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిరంతర పోరాటం: మల్కాజిగిరి బిఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ విఫల పాలనపై జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పణ

**(వినోద్, ప్రజా తీర్పు,?మల్కాజిగిరి, మేడ్చల్ జిల్లా) సెప్టెంబర్ 07 :**



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పోరాటం కొనసాగిస్తుందని మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెగేసి చెప్పారు. ?పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల ప్రకారం సోమవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి. ?మల్కాజ్గిరి, గౌతమ్ నగర్, ఈస్ట్ ఆనందబాగ్, మరియు మిర్జల్గూడ డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయానికి చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు కావస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మల్కాజిగిరి "ప్రజా వాణి" కార్యక్రమంలో భాగంగా జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ?స్థానిక సమస్యలపై తక్షణ చర్యలకు డిమాండ్: ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తీవ్రమైన మౌలిక వసతుల లేమితో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా: ?తాగునీటి ఎద్దడిని నివారించి, నిరంతర మంచి నీటి సరఫరాను పునరుద్ధరించాలి. నియోజకవర్గ వ్యాప్తంగా నిలిచిపోయిన వీధి దీపాలను వెంటనే పునరుద్ధరించాలి. పేదలకు వైద్యసేవలు అందించే బస్తీ దవాఖానాలను తక్షణమే ఏర్పాటు చేయాలి. అర్హులైన వృద్ధులకు పెండింగ్‌లో ఉన్న పింఛన్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, రాము యాదవ్, చిన్న యాదవ్, టిఆర్ఎస్వి నర్సింగ్, ప్రభాకర్ గౌడ్, కేబుల్ రమేష్, సతీష్, సుధాకర్, కోటేష్, శ్రీకాంత్, నవీన్, ఇబ్రహీం, కిట్టు, ఉపేందర్, అనితలక్ష్మి ఆనంద్ తో పాటు పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020